నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 03, మార్చి 2025 పేజీలు - 8

# అడుగంటుతున్న భూగర్భ జలాలు



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో పొలాల పరిస్థితి దయనీయంగా మారింది భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. రైతు వెంకట్ రెడ్డి తన 20 ఎకరాల పొలంలో పది ఎకరాల పొలం ఎండిపోతుందని వాపోతున్నాడు మూడు నెలలుగా ఎకరానికి 30 నుంచి 40 వేల ఖర్చు పెట్టామని చివరికి పశువులు మేయటానికి కూడా పొలాలకు దారి లేక పశువుల కాపరులు ఓ వెయ్యి రూపాయలు ఇచ్చి మేపుకోవడానికి కూడా అనుగుణంగా లేని పరిస్థితి వచ్చిందని రైతు చెప్పుకు వచ్చాడు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలు వదిలి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం ఈ నష్టానికి నష్టపరిహారం చేకూరేలా చూడాలని రైతు కోరుతున్నాడు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

- కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు

- ఎన్నికల కౌంటింగ్‌కి 530 మంది అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్– ఖమ్మం– నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ యం.ఎల్.సి ఎన్నికల కౌంటింగ్‌కు అర్జాల బావి వేర్ హౌస్ గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, మిగతా 2లో

# వజ్రతేజ రైస్ క్లస్టర్లో ఉత్పత్తి అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల (హాలియ) మండలంలోని వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. వజ్ర తేజ రైస్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉత్పత్తి అవుతున్న బియ్యం నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,ఫిలిప్పీన్స్ దేశ ప్రభుత్వ అధికారులు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జె.హరీష్, వజ్రతేజ రైస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి, హాలియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, వజ్రతేజ రైస్ డైరెక్టర్స్ చిట్టిపోలు వేంకటేశ్వర్లు, కుక్కడపు రమేష్, చిట్టిపోలు రంజిత్, కొత్త సుదర్శన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్, అనుముల మండల తహశీల్దార్ రఘు, పెద్దవూర డిప్యూటీ తహశీల్దార్ ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.



# వాహన సేవలకు బంగారు తాపడం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వార్షికబ్రహ్మోత్సవములలో నిర్వహించు అలంకార సేవలలో గరుడ, శేష వాహనములను దాతల ద్వారా బంగారు వాహనములను తయారుచేయించడమైనది ఇట్టి బంగారు వాహనములపై తీరు వీధుల్లో ఉరేగుదురు. ఇట్టి వాహనములకు పన్నెండు లక్షల రూపాయలచొప్పున వెచ్చించి సాయి పావని కన్స్ట్రక్షన్ ఇండియా లిమిటెడ్ వారు, గార్లపాటి (సుభాష్) పెద్ద యాదయ్య, రామలింగేశ్వరి, కుటుంబ సభ్యులుబంగారు తాపడం కావించి స్వామికి బహుకరించినారు. ఇట్టి బంగారు వాహనములను బ్రహ్మోత్సవాల్లో అలంకార





శేవలకు వినియోగించబడును, హైదరాబాద్‌కు చెందిన శ్రీ సాయి పావని దాత వారు సుమారు 12 లక్షల వ్యయంతో గరుడవా హనాన్ని బంగారు తాపడం కావించి దేవస్థానానికి బహుకరించారు. అదేవి ధంగా అనురాధ టింబర్ డిపో, హైదరాబాద్ వీరు నూతనంగా బర్మా టేక్‌తో శ్రీ స్వామివారి సేవ పీఠాన్ని సుమారు నాలుగు లక్షల వ్యయంతో తయారు గావించి దేవస్థానానికి బహుకరించినారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఇట్టి నూతన సేవ పీఠపై బంగారు వాహనాలు అలంకారం గావించి ప్రప్రధామంగా బ్రహ్మోత్సవాల్లో ఊరేగింపు గావించబడును.

# ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రజా సమస్యలపై దుద్దిళ్ళ శ్రీపాదరావు నిరంతరం పోరాడినారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికై ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎం మార్కెటింగ్ శర్మ, డిపిఓ నారాయణ రెడ్డి, ఇడి ఎస్సీ కార్పోరేషన్ శ్రీనివాస నాయక్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టిఎన్‌జిఓ సెక్రటరీ దున్న శ్యామ్, డిటి సాఘు గౌడ్, ఎఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# పంతంగి టోల్ ప్లాజా వద్ద 102 కేజీలు గంజాయి పట్టివేత






చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తూ 51 ప్యాకెట్లలో 102 కిలోల గంజాయిని మారుతి స్విఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న విషయాన్ని గుర్తించి పోలీసులు పట్టుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై పై ఏసీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి అక్రమ రవాణా వివరాలను వెల్లడించారు. డిసిపి రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బీడు పట్టణానికి చెందిన నకుల్ కైలాస్ గైకావాడ్ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం మిగతా 2లో

# స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందజేసిన దాతలు

వివరాలు 8లో

# సాగర్ గురుకుల పాఠశాల 37వ వార్షికోత్సవం

### విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితేనే భవిష్యత్తు

### ప్రిన్సిపాల్ రాజశేఖర్



హాలియా, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థీ ఇష్టంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి స్వప్న అన్నారు. శనివారం రాత్రి నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో నిర్వహించిన 37వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయి పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎంఈఓ తరి రాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపటి దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులేనని, విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని, వారు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలంటే పాఠశాల స్థాయి నుంచే తమ ఆలోచనలకు పదును పెట్టి చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించి భవిష్యత్తు లక్ష్యం కోసం కృషి చేయాలని అన్నారు. ఆ తరువాత పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చక్కని అలవాట్లను అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని కోరారు. ఎంఈఓ తరి రాములు మాట్లాడుతూ ఈ పాఠశాల రాష్ట్రంలోనే పేరు పొందిన పాఠశాలని దశాబ్దాల కాలంగా రాష్ట్ర ముఖ్యమంత్రుల చేత ఎన్నో అవార్డులు పొందిన పాఠశాల అని ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు అదృష్టంగా భావించి రాబోయే వార్షిక పరీక్షలకు చక్కగా సన్నద్ధమయి కళాశాలకు మంచి ఫలితాలు తీసుకొచ్చి అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఆ తరువాత ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, బీసీ సంఘం నాయకులు రాందాస్, పాఠశాల ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతి బాధాకరం

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



మోతే, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుక్కడపు బిక్షం మాతృమూర్తి కుక్కడపు లక్ష్మమ్మ, ఇదే గ్రామానికి చెందిన ఎర్రబోయిన లచ్చమ్మ ఇటీవల అకాల మృతి చెందారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదివారం రావిపహాడ్‌లో పర్యటించారు. మృతుల చిత్రపటాలకు వారి వారి నివాసాల్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇది కార్యక్రమంలో మోతె మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నూకల యుగంధర్ రెడ్డి, గ్రామ నాయకులు బాల ఉపేందర్, మాజీ సర్పంచ్ కోటేష్, కోడి లింగయ్య, వేణు, వెంకన్న చారి, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జాక్కిడి శివాచరణ్ రెడ్డీ జన్మదిన వేడుకలో పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ కిరణ్ కుమార్, యాదగిరిగుట్ట మండల యువ జన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్కూరి ఉత్తేజ్ గౌడ్, మంగ అరుణ్, యోగీ, మున్న తదితరులు జాక్కిడి శివాచరణ్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# ఘనంగా ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్ 59వ జన్మదిన వేడుకలు చౌటుప్పల్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ పురపాలక అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బోయ రామచందర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వారికి నాయకులు అందరూ కలిసి శాలువలతో తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు లగ్గొని వెంకటేష్, సీనియర్ నాయకులు సూర్కంటి వెంకటరెడ్డి, గుర్రం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత

(మొదటిపేజీ తరువాయి)

సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి అన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/కౌంటింగ్ ఏజంట్లు/మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాపిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పార్క్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

# పంతంగి టోల్ ప్లాజా వద్ద 102 కేజీలు గంజాయి పట్టివేత

(మొదటిపేజీ తరువాయి)

అటవీ ప్రాంతం నుండి కారులో గంజాయిని అక్రమంగా మహారాష్ట్రకు తరలించి అమ్మేవాడని, మొదట్లో ప్రమోద్, సచిన్ మన వ్యక్తులతో కలిసి వ్యాపారం చేసేవాడని, వారితో విభేదాలు రావడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేటు అనే వ్యక్తితో కలిసి వ్యాపారం కొనసాగిస్తున్నాడని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారాం జిల్లా నర్సీపట్నం గ్రామానికి చెందిన వీరబాబు ద్వారా గంజాయిని కొనుగోలు చేసి కారులో నెంబర్ ప్లేట్లు మారుస్తూ మహారాష్ట్రకు వెళ్లి అమ్మేవాడన్నారు.గంజాయి వ్యాపారంలో భాగంగా ఈనెల 1వ తేదీన ఆంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా కన్నూరు గ్రామానికి వెళ్లగా ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు వీరబాబు102 కిలోల గంజాయిని 51 ప్యాకెట్లుగా తయారుచేసి పెట్టగా వాటిని కైలాస్ గైకావాడ్ తన మారుతి షిఫ్ట్ డిజైర్ కారు డిక్కీలో పెట్టుకొని విజయవాడ, సూర్యాపేట, నార్కట్ పల్లి, చౌటుప్పల్, హైదరాబాద్, మహారాష్ట్రకు వెళుతుండగా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ముందుగా అందిన నమ్మదగిన సమాచారం మేరకు ఏసీపి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ జి మన్మథ కుమార్, ఎస్సైలు కనుకటి యాదగిరి, ఎస్ కృష్ణ మల్, పోచంపల్లి ఎస్సై ఎల్ భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ లు సందీప్, భరద్వాజ్, హెచ్ జి పాపయ్య తదితరులు కలిసి గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న కారును పట్టుకొని నిందితుడు కైలాస్ గైకావాడ్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు గంజాయిని, కారును, నకిలీ నెంబర్ ప్లేట్లను, రెండు సెల్ ఫోన్ లను, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని, సేటు, వీరబాబులపై కేసులను నమోదు చేయడం జరిగిందని డిసిపి తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి నియంత్రణ కోసం ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కాగా కారులో అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏసీపీ, ఇన్స్పెక్టర్, ఎస్ఐలను, సిబ్బందిని డీసీపీ రాజేష్ చంద్ర అభినందించారు. ప్రోత్సాహకంగా వారికి నగదు పారితోషకాలను అందజేశారు.

# విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు విహారయాత్రలతో సంతోషాన్ని ఉల్లాసాన్ని ఉండే విధంగా చేకూరుతుందని అన్నారు. ఈ విహారయాత్రలో చూపే ప్రదేశాలు యాద్రి దేవస్థానం కొలనుపాక వరంగల్ వేయి స్తంభాలు భద్రకాళి అమ్మవారి టెంపుల్ వరంగల్ కిలా మొదలైన ప్రదేశాలను విక్షిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ స్పీకర్ జయంతి వేడుకలు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్సైలు సురేష్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎ.కె.ఫౌండేషన్ జాబ్ మేళాకి విశేష స్పందన

**విద్య, ఉపాధి కల్పన ద్వారనే సామాజిక అభివృద్ధి ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్**

**ఇంటర్వ్యూస్‌కి హాజరు కాని అభ్యర్థులకి వర్చువల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని తెలిపిన కంపెని ప్రతినిధులు**



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో శ్లోక స్కూల్‌లో ఎ.కె. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకి సాగర్ నియోజకవర్గం, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ ప్రాంత నిరుద్యోగ యువతి యువకులు పాల్గొన్నారు. క్వస్ క్రాప్, ఫోక్సకాన్ కంపెని ప్రతినిధులు అభ్యర్థులకి కంపెనీ ప్రొఫైల్, జాబ్ ప్రొఫైల్ గురించి వివరించి ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఎంపిక అయిన 50 మంది అభ్యర్థులకి ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ నియామాక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్య, ఉపాధి కల్పన ద్వారనే సామాజిక వికాసం, అభివృద్ధి జరుగుతుంది కావున ప్రతి నిరుద్యోగ యువత నైపుణ్యాలు మెరుగుపరుచుకొని అవకాశాలు అందిపుచ్చుకోవాలని యువత అభివృద్ధికి ఎ.కె. ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్ రావు, రాధిక, రాజిరెడ్డి, శ్లోక స్కూల్ అధ్యాపకుడు రాజేష్, తిమ్మాపురం మాజీ ఉప సర్పంచ్ తుమ్మరగోటి రమేష్ ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, మోకారాల అనిల్, మేకల మహేష్ యాదవ్, శేఖర్ గౌడ్, రావుల రాము యాదవ్, మోహన్ చారి, గంగుల అంజి యాదవ్, చరణ్ పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో**

# యువతకు ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్**




మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే వార్షిక బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామినిచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నిరుద్యోగ భృతి గురించి ఊసేత్తడం లేదని విమర్శించారు.రాబోవు వార్షిక బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలని,యువతకు ఉపాధి అవకాశాలకు 1000 కోట్ల రూపాయలతో యూత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాక నోటిఫికేషన్స్, పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ఫిబ్రవరిలో జాబ్ క్యాలండర్‌ను ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయడం లేదనీ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల భరత్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామి, మండల కార్యదర్శి యసారాని వంషీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో ఘనంగా మహా శివరాత్రి అగ్నిగుండాలు ఊరేగింపు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామంలో మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్ని గుండాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ రథోత్సవాన్ని ఇంటికి తీసుకువెళ్తూ భక్తులకు గ్రామ ఊరేగింపు నిర్వహించారు.పార్వతి పరమేశ్వరుల గ్రామస్తులు తనివి తీరా తిలకించి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య,జాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ధాం యాదయ్య,నామోజు రత్నచారీ,జిడిమడ్ల యాదయ్య ,జీడిమడ్ల శంకర్, తది తరులు పాల్గొన్నారు.

**పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని**

# ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో వికలాంగులు ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన చేపట్టారు.వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నిరసన కార్యక్రమన్ని చేపట్టారు.పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూన్నారని విమర్శించారు. ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. సంఘం మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య, సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, రేణుక, అలివేలు, మంగమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడుగా ముప్పవరం ప్రవీణ్ కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : జిల్లా స్వర్ణ కార సంఘం ఉపాధ్యక్షుడుగా మును గోడు మండల కేంద్రానికి చెందిన ముప్పవరం ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్వర్ణకార సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్య వర్గ సమావేశంలో ముప్పవరం ప్రవీణ్ కుమార్‌ను ఉపాధ్యక్షుడుగా నియమి స్తూ జిల్లా అద్యక్షుడుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణకంటి సత్యం, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి, జిల్లా కార్యదర్శి గోవర్ధన చారి, కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఉద్యమకారుల ఫోరం జేపీసీ చైర్మన్**

# కళ్లెం లక్ష్మారెడ్డి 78వ జన్మదిన వేడుకలు

**లక్ష్మారెడ్డి చేసిన సేవలను కొనియాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**




వలిగొండ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలి ఉద్యమ జేఏసీకన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు మండల పరిధిలోని కేర్చిపల్లి, గ్రామానికి చెందిన కళ్లెం లక్ష్మారెడ్డి డిగ్రీ చదివే రోజులలో తెలంగాణ తొలి దశ ఉద్యమం సాగింది. అందులో మొదటి నుండి అనేక ఇబ్బందులను ఎదుర్కొని, చదువు ఒక సంవత్సరం నిలిచిపోయినా అదరక బెదరక నిలబడి పోరాడినారు నాడు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తూనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం చైతన్య స్ఫూర్తిని అందిస్తూ మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన పాత్ర పోషించారు మండలంలో పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజా ప్రతినిధులతో కలిసి పోరాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తన వంతు బాధ్యత నెరవేర్చారు అంతేకాకుండా గత ఆరు ఏడు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసి అవస్థలు పడుతున్న ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఉద్యమంలో కూడా లక్ష్మారెడ్డి కీలకంగా పని చేస్తున్నారు ఆదివారం కళ్లెం లక్ష్మారెడ్డి 78వ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని స్థానిక తపాల కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం లక్ష్మారెడ్డికి శాలువా కప్పి పూలమాలవేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదిన వేడుకల్లో శీలం స్వామి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం, మారగోని శ్రీనివాసగౌడ్ ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్ నాగేల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వైభవంగా దేవాతాహ్వానము, ధ్వజారోహనము



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవముగా జరుగుతున్నాయి. రెండవ రోజయిన ఆదివారం రోజు దేవాతాహ్వానము, ధ్వజారోహనము చూడ ముచ్చటగా సాగాయి. తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తివచనముతో ప్రారంభమై రెండవ రోజయిన ఆదివారం రోజు దేవాతాహ్వానము, ధ్వజారోహనము నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో అతి ప్రధానమైన ఘటం ధ్వజారోహనము. ధ్వజ స్తంభం అధిపతి అయిన గరుత్మంతుని తెల్లటి వస్త్రంపై పసుపు, కుంకుమ, గంధముతో గరుత్మంతుని చిత్రపటాన్ని వేసి అందులోనికి వేదమంత్రాలతో, మూర్తిమంత్రాలతో ఆవాహానము చేశారు. ఆలయ అర్చకులు. గరుత్మంతుని ఆవాహానము చేసిన చిత్ర పటానికి ద్వజస్తంభానికి కట్టి పసుపు, కుంకుమలతో చేసిన అన్నం ముద్దలను అరగింపుగా ఎగురవేసి నైవేద్యంగా సమర్పించి ముక్కోటి దేవతకు స్వామి వారి కళ్యాణ ఆహ్వానము గరుత్మంతుని ద్వారా అందచేశారు. ఉపనిషత్తులలో శ్లోకాలతో, వేద పారాయనములతో అర్చకులు దేవతలను ఆహ్వానించారు. గరుత్మంతునికి నైవేద్యంగా సమర్పించిన అన్నం ముద్దలను భక్తులకు పంచి పెట్టారు. ఈ అన్నం ముద్దలను సంతానము లేనివారు తింటే సంతాన భాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. అన్నం ముద్దలకొరకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి విశేషంగా తరలివచ్చారు. అనంతరము శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచారు. మాడవీధుల్లో స్వామి వారి అలంకార సేవ ఊరేగించారు. బ్రహ్మోత్సవాల రెండో రోజు ధ్వజారోహనము పేరుతో గరుత్మంతునికి ప్రత్యేక పూజలు చేయడంతోపాటు, ముక్కోటి దేవతలను వేదమంత్రాలతో, ప్రత్యేక పూజలతో ఆహ్వానించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు, ఉప కార్య నిర్వహణ అధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కొబ్బరికాయల చిరు వ్యాపారుల పై జరుగు దౌర్జన్యాలను నివారించాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్



భువనగిరి, మేజర్‌న్యూస్ : కొబ్బరికాయల చిరు వ్యాపారులపై జరుగు దౌర్జన్యాలను నివారించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు.స్వర్ణ గిరి దేవాలయం సమీపంలో చిరు వ్యాపారుల సమావేశం దాసరి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏశాల అశోక్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో స్వర్ణ గిరి దేవాలయం ప్రముఖంగా ప్రసిద్ధిగాంచినదని ప్రతిరోజు వందల సంఖ్యలో భక్తులు వస్తున్నారని తెలిపారు. ఈ దేవాలయానికి వెళ్లే దారిలో ఉపాధి లేని భువనగిరి చుట్టుపక్కల ప్రాంత నిరుపేద కుటుంబాలు కొబ్బరికాయలతో పాటు ఇతరత్రా చిరు వ్యాపారాలు చేసుకొని వారి కుటుంబాలను పోషించు కుంటున్నారని అన్నారు. ఇక్కడ కొంతమంది ఈ వ్యాపారులపై డబ్బులు కావాలని ఒత్తిడి తెస్తున్నారని మహిళలపై భౌతికంగా దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు. చిరు వ్యాపారులు పలుసార్లు స్థానిక రూరల్ పోలీస్ వారికి ఫిర్యాదులు కూడా చేసినారని ఏశాల అశోక్ అన్నారు. చిరు వ్యాపారులపై దాడులను నివారించాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య చిరు వ్యాపారులు వల్లపు శంకరయ్య తుమ్మలపల్లి కస్తూరి వల్లపు లక్ష్మి చిందం అండాలు ఆలకుంట్ల పద్మ చింతల విజయ ఎర్ర అనసూయ గడ్డం పారిజాత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

- సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల చైర్మన్ తుమ్మ జగన్ మోహన్ రెడ్డి
- విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- ఆరోగ్యకర వాతావరణంలో అందరి మన్నలను పొందుతున్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్
- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం అని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల (సిబీఎస్ఈ) చైర్మన్ తుమ్మ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.శనివారం రాత్రి సెయింట్ జోసెఫ్ హైస్కూల్ మునుగోడు (సిబీఎస్ఈ) వార్షికోత్సవ వేడుకలను డాక్టర్ డెన్నిస్ రెడ్డి చిన్నమ్మ దంపతులు మరియు ప్రముఖ కవి రచయిత పోరెడ్డి రంగయ్య లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సరి,ఏస్కెజి, జెకేజీ, విద్యార్థినీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు.అనంతరం ఆయన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల కు పంపుతున్న కానీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విదంగా సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు.వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన ఆట పాటల నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. లక్కిడిప్ ఎన్నికైన తల్లిదండ్రులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి,మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మైర్యాల వెంకన్న,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్, ఉపాధ్యాయులు జయ చౌదరి,నవీన్,సిబ్బంది లక్ష్మి,లింగయ్య, భాష,సైదులు,శివ కుమార్ తది తరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపిన ఉద్యమ కళాకారులు




వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యమ కళాకారులు స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో ఉత్తరాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం, బత్తిని రవీందర్ గౌడ్, కళాకారుల గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, పెద్ద యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, భాస్కర్, నాగేల్లి రాములు తదితరులు పాల్గొని ఉత్తరాలను పోస్ట్ బాక్స్‌లో వేసినారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రం బెస్త గూడెంలో ఇటీవల మరణించిన గౌటే (బొర్ర) లక్ష్మయ్య కుటుంబాన్ని స్వాతి చికెన్ సెంటర్ నేమిలె కేదారీ గౌడ్ ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌటే రాజు, మల్లేష్, బాలమల్లయ్య, చంద్రయ్య, నర్సయ్య, బాల్నరసయ్య, ఆంజనేయులు, బాలరాజు, శ్రీను, భాస్కర్,సాయి, చెరుకు కర్ణకార్, పిండికూర మహేష్, చింటు, భాను, దిడ్డి అవినాష్, సట్టు నాని, జూపల్లి విజయ్ తదితరుల పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భముగా ఆదివారం స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్లో ఒకే చోట అందరు కలుసుకొని గత స్మృతులను నెమరువేసుకొని సిల్వర్ జ్యుబ్లి నిర్వహించుకొని సాయంత్రం వరకు సరదాగా గడిపారు అనంతరం చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం సతీష్ గౌడ్, కాటం రాజ్, కర్ణాకర్, శ్యామ్ లాల్ వేముల వెంకటేష్, రామలింగారెడ్డి, దేశి రెడ్డి వెంకట్ రెడ్డి, స్వాతి, మనీషా కల్పన, విజయశాంతి, మోటే లింగస్వామి, నరేందర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు యధావిధిగా నిర్వహించాలి

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్



భువనగిరి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు యధా విధిగా నిర్వహించాలని, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ ఆదివారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జిల్లా సమా వేశం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదని దానిని బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు, అధ్యాపకు లు సహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహిం చి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహా యింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారం భమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

***ఒక వర్గం వారిని మెప్పించేందుకు***

***యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా..... ?***

తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహిం చుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్ కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్ కు బహమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందు కు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదని మండిపడ్డారు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. శివరాత్రి పండుగ సందర్భంగా హిందువులంతా ఉపవాసం, జాగరణ చేస్తారు. మరుసటి విశ్రాంతి తీసుకుంటారు. కనీసం అప్షనల్ హాలీడే కూడా ఇవ్వలేదని. పైగా హిందూ పండుగల సమయంలో నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు.

***కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే ?***

***హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా ?***

కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలి. డిమాండ్ చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి రేవూరి అమరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చ గిరి, భువనగిరి సిద్ధులు, కొలిచేలిమ మల్లికార్జున్, శ్రీధర్ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ శివారులోని ఏకే ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులకు ఆశీర్వచన కార్యక్రమాన్ని నిర్వహించి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాలను అందజేయడం జరిగింది.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

## - రూ. 50 వేలు అందజేసిన మిత్రులు



రాజపేట, మేజర్‌న్యూస్ : పదోతరగతి వరకు తమతో కలసి చదువుకొని కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. రాజపేట మండల కేంద్రానికి చెందిన సట్టు కనకేష్ అనారోగ్యంతో మరణించగా 1995-96 పదో తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు ఆదివారం తమ వంతు సహాయంగా రూ. 50 వేలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు పాల్గొన్నారు.

# 15నిమిషాల ముందు వుండాలన్న నిబంధనను ఉపసహరించుకోవాలి

## మట్టిపల్లి వెంకట్ యాదవ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈ నెల 5 నుండి జరిగే ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలకు15 నిమిషాల ముందు వుండాలన్న ప్రభుత్య నిబంధనను తక్షణమే ఉపసంహారించుకోవాలి బిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ నిబంధనతో లక్షలాది మంది విద్యార్దులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టారు., గ్రామీణ ప్రాంతాలలో వుండే విద్యార్దులకు సకాలంలో బస్సులు అందుబాటులో ఉండటం లేవు అదే విధంగా పట్టణ ప్రాంత విద్యార్థుకు ట్రాపిక్ సమస్యల వల్ల సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోలేక పొవొచ్చునని వారు అన్నారు, 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేయడం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి గురై హత్మహత్యాలు చేసుకునే ప్రమాదం ఉందని వారు అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని ఇలాంటి నిబంధనలతో విద్యార్థులు పరక్షలకు దూరం అయ్యే ప్రమాదం ఉందని కావున లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిఎంని కలిసిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ శాసనసభ్యులు బాలునాయక్ అనుమతితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా తమ సేవలను గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని ఆయనని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# సందడిగా న్యూ జనరేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు






నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల ఆటపాటలతో చిన్నారుల నృత్యాలతో నలగొండ పట్టణంలోని రాఖీల్స్ కాలనీలో గల న్యూ జనరేషన్ ఉన్నత పాఠశాల రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో వెలిగితేనే ఉన్నత శిఖరాలను అది రోహించగలరని అన్నారు. తల్లిదండ్రులకు ఆయన కీలక సూచనలు చేశారు విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని అన్నారు సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకొని టెక్నాలజీతో ఎదగాలని సూచించారు వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో స్పాష్ బి ఐ సాఫ్ట్వేర్ కంపెనీ ప్రిన్సిపల్ ప్రాజెక్ట్ మేనేజర్ సౌజన్య శ్రీనివాస్ రెడ్డి శ్వేతా రెడ్డి ఉపాధ్యాయులు మేరీ పుష్పలత చైతన్య సునీత స్వప్న లిఖిత రేణుక విజయలక్ష్మి సగుప్తా అప్స విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రంజాన్ మాస ఉపవాస దీక్షలు



నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద గల మదీనా మసీదులో అదేవిధంగా పట్టణంలోని అన్ని మసీదులలో ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులు చేయనున్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు అభివృద్ధి సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిలు ముస్లిం సోదరు లకు రంజాన్ మాస ఉపవాస దీక్షల శుభాకాంక్షలు తెలిపారు నెల రోజులపాటు కటోర ఉపవాస దీక్షతో చేసే ప్రార్థనలు ఫలించాలని మంచి జరగాలని ఈ పూజల ను ముస్లిం సోదరులు చేస్తారు రంజాన్ చాంద్ ముబారక్ అంటూ మతాలకతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు అల్లా దయతో క్రమశిక్షణ శాంతి సహనం దాన గుణంతో కటోర ఉపవాస దీక్షలు సాగాలని ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేస్తున్నట్టు తెలిపారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి





కోదాడ, మేజర్‌న్యూస్ : జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పీఎస్ నాయకులుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని, ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంజెఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గడుపుల మోసయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందారు. ఆదివారం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్, మాజీ వార్డు సభ్యులు యర్కల నాగరాజు, రొంపి ఆనందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి రొంపి చిత్తరి,రొంపి నర్సిం హ, రొంపి రమేష్,బండారి బాబురావు, రొంపి బాలకృష్ణ, రాపోలు రమేష్, కుమార్, వెంకటేష్, రాజయ్య, రాములు, కుమార్,బండారి మహేష్, భూపాల్,ˇసదానందం, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని కటకమ్మ గూడెం రోడ్డులో గల గ్రౌండ్లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. నేటి యువత చదువుతోపాటు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు క్రీడల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మొదటి బహుమతి దాత రాజేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు పంది తిరపయ్య, షేక్ మస్తాన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం పునర్ నిర్మాణానికి విరాళం అందజేసిన పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని రహీం ఖాన్ గూడెం గ్రామంలో గల శ్రీ పద్మావతి అలిమేళ్మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం పునర్ నిర్మాణానికి తన వంతు సహాయంగా 51,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు శ్యామ్ గౌడ్ శాలువతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఆర్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం



కోదాడ, మేజర్‌న్యూస్ : రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో చిలుకూరు మండల కేంద్రంలో మార్చ్ 3, 4, 5 తేదీలలో జరిగే ఆర్ట్ ఫుల్ నెస్ కార్యక్రమానికి రావాలని ఆదివారం ఇంటింటికి బొట్టు పెడుతూ ఆహ్వానిస్తూ చిలుకూరులో మహిళలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్ వరప్రసాద్, ప్రశిక్షకులు సిహెచ్ ఎల్.ఎన్.చారి, జయశ్రీ, కనకదుర్గ, శ్రీదేవి, అనురాధ, హిమ, అరుణ, కస్తూరి రాములు, కేతిరెడ్డి రాంరెడ్డి, గంగిరెడ్డి వెంకట్రెడ్డి, శంకర్, రామకృష్ణ, వెంకయ్య, యోగి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# భవణ నిర్మానకార్మికులకు ఆన్‌లైన్ విదానం రద్దు చేయాలి

## ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి




డిండి,మేజర్‌న్యూస్, భవణ నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విదానం రద్దుచేయాలని భవణనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిసడెంట్ పల్లా దేవెందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం డిండి మండల పరిదిలోని కందుకూర్ గ్రామంలో నిర్వహించిన, భవణ నిర్మాణ కార్మిక సంఘం డింద మండల 8 వ మహాసభలో ముఖ్య నాయకులుగా పాల్గోని ప్రసంగించారు. ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న కార్మిక సంక్షేమ బోర్డునేడు సమస్యల నిలయంగా మారిందని అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణకోసం ఎఐటియూసి నిరంతరం పారాడుతునే వుందని అన్నారు. పాలకులు కొత్త చట్టాలు తేస్తు ఆన్‌లైన్ విదానం అంటు కార్మికులను కొత్త కష్టాలు తేవడం సరికాదని అన్నారు. మేడికల్ చేక్‌ప్‌ల పేరుతో జర్గుతున్న ఆర్దిక దోపిడిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పాలకులు చేపడుతున్న కార్మిక వ్యతిరే వదానాలకు వ్యతిరేఖంగా కార్మికులు పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డండి మాజి ఎమ్‌పిపి , సిపిఐ జిల్లా నాయకులు బి. వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు నూనే వెంకటేశ్వర్లు, జల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దిన్, బి.లింగమయ్య, ప్రవీన్, రవి,దేవయ్య పాల్గోన్నరు.

# జూకంటి ప్రవీణ్‌ను సన్మానించిన కురుమ సంఘం నేతలు

రాజపేట, మేజర్‌న్యూస్ : రెండు దశాబ్దాల అవిశ్రాంత పోరాట యోధుడు బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ ను మండల కురుమ సంఘం నాయకులు బండి శ్రీనివాస్, పోసుగొండ మధు పారుపల్లిలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులకు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు –బీసీల స్థితిగతులు అనే అంశంపై మండల స్థాయి సమావేశం నిర్వహించి దీనికి బీసీ మేధావులను, కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయపక్షాల నాయకులను ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.

# రైతులకు గోస పశువులకు మేత...

## ఎండిన పొలాలకు నష్టపరిహారం అందించాలి : గ్రామీణ పేదల సంఘం నాయకులు

చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీళ్లు రాక ఎండిపోయిన పొలాలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని మొగ్గయ్యగూడెం గ్రామంలో కొనకంచి కళమ్మ రైతు పొలాన్ని పరిశీలించారు. కొనకంచి కళమ్మకు చెందిన పది ఎకరాల పొలంకి నీళ్లు లేక ఎండిపోవడంతో పశువులు, గొర్లు మేస్తున్న ఘటనను చూసి చలించిపోయారు. అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండిపోతున్న వరి పొలాలకు ఎస్ఆర్ఎస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పొలాలకు ఎకరాకు 30వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే కారణమన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి ఎండిపోయిన పొలాలకు ప్రభుత్వం సర్వే చేయించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోత దశకు వచ్చే సమయంలో పంటలకు నీరు లేక చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదికారులు కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తే కొంత వరకు పంటను కాపాడుకోవచ్చని అన్నారు. అధికారులు సర్వే చేసి ఎండిపోయిన పొలాలకు తక్షణమే సాయం అందించాలని రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాష్పంగి సునీల్, వాసు, నాయకులు అనంతుల యల్లయ్య, వీరబోయిన వెంకన్న, అబిమల్ల వెంకన్న, నారాయణ రెడ్డి, భూక్య వెంకన్న, వెంకట్‌రావు, సుమన్, అశోక్, వాల్య, లాలు, ప్రసాద్, చక్రు తదితరులు పాల్గొన్నారు.

# అందరికి ఆదర్శంగా పారిశుద్ధ్య కార్యక్రమం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని రాయిని గూడెం గ్రామంలోని అంబేద్కర్ గ్రౌండ్‌లో నిల్వ ఉన్న చెత్తచెదారంను విద్యార్థులు స్వయం కృషితో అందరికి ఆదర్శం గా నిలిచేందుకు ఆదివారం పిచ్చిమొక్కలు,చెత్తాచెదారంను తొలగించి పరిశుభ్రం చేశారు.గ్రౌండ్ పరిశుభ్రంగా ఉంచాలని, ఆటలు ఆడుకోవడానికి ఈ పరిశుభ్రతను చే పట్టామని విద్యార్థులు తెలిపారు.కాలనీ ప్రజలు చెత్త చెదారంను గ్రౌండ్‌లో వేయ కుండా గ్రామపంచాయ తీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు రత్న,రాజ్, శశి, లక్కీ,పార్థు,చెర్రీ,అరవిందు, నాని,భగత్, రిషి,మనోజ్,గౌతమ్,బిట్టు,సన్నీ, బన్నీ, నవదీప్, కౌశిక్ పాల్గొన్నారు.

# ప్రతి స్వేరో కుటుంబానికి అండగా ఉంటా

## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నాతో అడుగులో అడుగై పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరు స్వేరో నెట్వర్క్‌లో భాగమైన గురుకుల తల్లిదండ్రుల కుటుంబాలకు అండగా ఉంటానని స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (రిటైర్డ్ ఐపీఎస్) అన్నారు. ఆదివారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన గురుకుల తల్లిదండ్రుల కమిటి రాష్ట్ర నాయకురాలు పల్లెపంగు రాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా స్వేరో అనుబంధ సంఘమైన గురుకుల తల్లిదండ్రుల సూర్యాపేట జిల్లా కమిటి జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాణి గురుకుల తల్లిదండ్రుల కమిటిలో కొనసాగుతూ గురుకులాల అభివృద్ధికి అనేక ఉద్యమాలు చేశారన్నారు. ఈ స్వేరో నెట్వర్క్‌లోకి ఎంతో మందిని భాగస్వాములు చేయడానికి అహర్నిశలు కృషి చేశారని ఆమె సేవలను గుర్తు చేశారు. అలాంటిది ఈ రోజు ఆమె మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆమె ఇద్దరు బిడ్డలకు స్వేరో నెట్వర్క్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్వేరో చరిత్రలో గొప్ప నియమం ఈ కడుపు చల్ల కార్యక్రమమని కళ్ళు సీసాలతో, మందు బాటిల్లతో కాదు, పాలు పండ్ల రసాలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేయడం రేపటి తరానికి చక్కటి దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాణి కుటుంబ సభ్యులకు సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బల్గూరి దుర్గయ్య, రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరన్న, తల్లిదండ్రుల కమిటి జిల్లా అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, రాష్ట్ర నాయకులు దాసరి శ్రీను, మాతంగి రాములు, జాన్‌కుమార్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు భాస్కర్, చెరుకుపల్లి లక్ష్మణ్, మర్రి శోభ, ఎలిజబెత్, నకిరేకంటి వెంకట్, దారమల్ల ప్రకాష్, చెడుపంగ నాగార్జున, మంద సుజాత, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో కమిటి సభ్యులు పాల్గొని రాణికి నివాళులర్పించారు.

# వేములవాడలో జరిగే రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి

## ఏసురత్నం, బెజవాడ వెంకటేశ్వర్లు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర సమావేశాలు ఈనెల 10, 11, 12 తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరుగుతాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏసు రత్నం, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో జిల్లా కమిటి సమావేశం రెమిడాల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 76 సంవత్సరాల స్వతంత్ర పరిపాలనలో నేటికి దళితులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని సమానత్వం సామాజిక న్యాయం అభివృద్ధి కుల నిర్మూలన కాగితాలకు పరిమితమైందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత బలహీన వర్గాల హక్కుల కొరకు అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణ విధానాల వలన రోజు రోజుకు ప్రభుత్వ రంగ పరిశ్రమలు స్థాపన లేక ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మూలంగా ప్రభుత్వ కార్యాలయంలో ఉపాధి కల్పించు సంస్థ లేక కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాల ప్రవేశ పెట్టడం వలన రిజర్వేషన్ల ఉనికి నామమాత్రంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు కుల వివక్షత నిర్మూలన కొరకు ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌ని మరింత బలోపేతం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాట నిర్వహించుటకు భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 500 మంది ప్రతినిధులతో మార్చి 10, 11, 12 తేదీలలో వేములవాడలో మంజనాథ్ ఏసి ఫంక్షన్ హాల్‌లో జరుగు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశఆలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల్ల హసేన్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడవెల్లి శ్రీకాంత్, తుంగతుర్తి మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య, ఏడిండ్ల అశోక్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## బీబీనగర్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



బీబీనగర్,మేజర్,న్యూస్ః క్రీడల వలన యువకుల్లో స్నేహ భావం పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోళి పింగల్ రెడ్డిలు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో బీబీనగర్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడా పోటీలతో యువకులకు శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెపొందుతుందని అన్నారు.క్రీడల వలన ఆరోగ్యానికి సంబంధించి అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికి నేటి యువకలు ఇంటర్నేట్‌కు బానిసలు అయి ఆటలను మరిచిపోతున్నారని అన్నారు.ఇంటర్నేట్ వలన బందువులు,స్నేహితులు,ఆటలు,పాటలు దూరమై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు.గ్రామీణ స్థాయిలో ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ స్థాయి పోటీలో ఎంపిక అయ్యే విధంగా దృష్టి సారించాలని అన్నారు.ఆట పోటీలలో గెలుపు ఓటమిలు సహజమని ఓడిన వారు నిరాశ చెందకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు.గ్రామస్థాయి క్రీడలను ప్రోత్సహిస్తున్న నిర్వహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మండల కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండి అక్బర్,హోలియ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,టంటం రఘు,సామల వేణు,మంగ లింగేష్,రొడ్డ శ్రీనివాస్,యూత్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,సదానంద్ గౌడ్,సుదర్శన్,టోర్నమెంట్ నిర్వహకులు పొట్ట నవీన్‌కుమార్,పంజాల ప్రదీప్ గౌడ్,రేండ్ల శ్రీనివాస్,పంజాల వేణు గౌడ్,గొల్కొండ భాస్కర్, దేవరుప్పల శ్రీధర్,పృధ్వీ,ఉప్పలాంచి శ్రీకాంత్,ఎండి అస్లాం,గోళి భరత్ రెడ్డి, కట్ట వినోద్,రాళ్లబండి నర్సింగ్ గౌడ్,శ్యామ్,నరేందర్,రాజు,రంజిత్, మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిభిరాలు : రమేష్ బాబు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిభిరాలు నిర్వహించి వారికి కావల్సిన మందులను కూడా ఉచితంగానే అందజేస్తున్నామని సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు తెలిపారు. సువెన్ ఫార్మా వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉచిత వైద్య సువెన్ ఫార్మా పక్కన గల బరోసా సెంటర్‌లో శిభిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఉచిత వైద్య శిభిరాన్ని సువెన్ ఫార్మా పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమన్నారు. ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. సూర్యాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువ మంది డయాబెటిస్, బిపి లాంటి జీవనశైలి వ్యాధులతో ఇబ్బం దులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్యం విషయంలో ఇలాంటి వ్యాధులు కొంచెం కలవరం పెట్టడం బాధాకరమన్నారు. పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని, ఆరోగ్య నియమాలను, వ్యాయామ నియమాలను అవలంభిస్తూ జీవనశైలి వ్యాధు లను నివారించుకోవాలని సూచించారు. ప్రతి వైద్య శిభిరంలో నెలకు సరిపడా మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిభిరంలో జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్టు, ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాలుగా పరీక్షలు ఉచితంగా జరుపుత్నునామని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఇంచార్జి పిఎస్ఎన్ మూర్తి, కార్పోరేట్ ఎఫైర్స్ హెడ్ వరప్రసాద్‌రెడ్డి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, పివి రమణ, ఎంవి రమణ, డిప్యూటి మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్, సిబ్బంది, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పండించిన పంటలకు చట్టబద్ధత కొనుగోలు హామీ ప్రభుత్వాలు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రైతులు పండించిన పంటలకు చట్టబద్ధత కొనుగోలు హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ,మండల మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని రకాల పంటలకు ఉత్పత్తి అయ్యే ఖర్చుకు 50 కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని, స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు.రెండు లక్షల రుణమాఫీని రైతులందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.రైతు భరోసాను పంటల సాగుకు ముందుగానే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రైతులకు రూ.500 బోనస్ అందలేదని తక్షణమే వారి ఖాతాల్లో జమచేయాలన్నారు. కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతులను గుర్తించి అన్ని పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సంఘం మాజీ నాయకులు యల్లావుల రాములు మాట్లాడుతూ పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహాసభకు ముందుగా అమరజీవి కామ్రేడ్ అతుల్‌కుమార్ అంజన్, అమర రైతులకు ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి నివాళుల ర్పించారు.మహాసభకు జక్కుల రమేష్,పొనుగు పాటి వాసుదేవరావు అధ్యక్షత వ్యవహరించారు. కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు,యల్లావుల రమేష్, కందుల వెంకటేశ్వర్లు,మామిడి వెంకయ్య,జక్కుల శ్రీనివాస్, యల్లావుల ఉమా,చెన్నగాని సైదులు, జడ వెంకన్న, బత్తిని మల్లయ్య,కుడితొట్టి స్వామి,మామిడి నర్సయ్య పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

## – జిల్లా ప్రత్యేక అధికారి చీఫ్ ఇంజనీర్ ఏ.కామేష్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రానున్న వేసవిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి చీఫ్ ఇంజనీర్ ఏ.కామేష్ హుజూర్‌నగర్ డివిజన్ విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. దివారం మండల పరిధిలోని అనుమలగూడెం సబ్‌స్టేషన్, మగ్ధూంనగర్‌లోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ సందర్శించి అక్కడి వినియోగదారులతో ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని సిబ్బంది వారి సంబంధిత గ్రామాలలో ఉన్న వినియోగదారులతో ఒక వాట్సప్‌గ్రూప్ క్రియేట్ చేయించి 24 గంటలలో ఎప్పుడైన ఎలాంటి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిన వాట్సప్‌గ్రూప్ ద్వారా తెలియజేసినట్లయితే సత్వరమే పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని ఆదేశించారు. అదే విధంగా మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్నటువంటి సబ్ స్టేషన్‌లో కొత్త బ్రేకర్‌తో కస్తూర్బా ఫీడర్‌ని ఛార్జ్ చేసి రఘునాథపాలెం పీడర్ మీద ఉన్నటువంటి అధిక లోడ్ డైవర్టు చేయడం జరిగింది. దాని వలన ఒక్కమంతులగూడెం పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం జరిగింది. కార్యక్రమంలో డీఈ వెంకటకృష్ణయ్య, ఏడిఈలు సక్రునాయక్, నాగిరెడ్డి, ఏఈలు

సూర్య



# డిండిలో ఘనంగా గంగమ్మ బోనాలు



డిండి. మేజర్‌న్యూస్ ; డిండి పరివాహక ప్రాంతంలో కట్టక్రింద వెలసిన గంగమ్మ కు ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్మంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీశైలం వస్తుండగా వెల్లుతు మార్గమద్యలోనే వున్న డిండి గంగమ్మను ధర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి వెల్లారు. గంగమ్మ బోనాల సందర్బంగా గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో బోనాల ఎర్పాట్లు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఉదయాన్నే మహిళులు ప్రత్యేంగా ఉపావాసం వుండి బోనంకుండతో ఊరేగింపుగా ఆలయం వద్దకు మేలతాలాలతోచేరుకుని బోనం సమర్పించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి అద్యక్షులు పోలం శ్రీనివాసులు మాట్లాడుతు, ప్రతి సం॥రం మాదిరిగా ఈ సం॥రం కూడా బోనాలు ఘనంగా నిర్వహించ తలపెట్ట్యామని భక్తులు సహాయ సహాకరాలు అందించి గంగ మ్మ కృపకు పాత్రులు కావాలని వేడుకున్నారు. ఊరేగింపులో విచిత్ర వేశదారణలతో డప్పు వ్యాద్యాలతో భక్తులను ఆకర్శించారు. పెద్ద ఎత్తున ఆలయంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ కమిటి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్ట్యారు. ఈ కార్యక్రమంలో మశ్చ్యసహాకారసంఘం డిండి అధ్యక్షులు మేకల కాశన్న, మాజి డిండి సర్పంచ్ మేకల సాయమ్మ, మాజి ఉపసర్పంచ్ వెంకటేశ్, తవిటి సుదాకర్, కర్నాకర్,బిఆర్‌యస్ నాయకులు గిరమోని శ్రీనివాసులు, భక్తు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# ఎద్దుల పందేముల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎద్దుల పందేముల పోటీలను ఆదివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శంభు లింగేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఎడ్ల పందేముల నిర్వాహణ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మల్లగారి శ్రీనివాస్



బీబీనగర్, మేజర్, న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మార్చి 4న తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ నూతన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆర్యవైశ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీని వాస్ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.వారితో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

# స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందజేసిన దాతలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు హైదరాబాదుకు చెందిన గడ్డమీది యాదగిరి గౌడ్ భారతి దంపతులు, శ్రావణ్ శ్రావణి దంపతులు పట్టుదోతులు సమర్పించారు. ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం బ్రహ్మోత్సవాలలో అలంకరణ సేవకు పట్టు దోతులు ఇతర వస్త్రాలను డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఏఈఓ రఘుకు అప్పగించారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో పట్టు వస్త్రాలు ఇస్తామని యాదగిరి గౌడ్ భారతి దంపతులు, శ్రావణ్ శ్రావణి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ లోకల్ అడ్వైజర్ మాజీ సభ్యుడు వడ్లోజు వెంకటేష్ ఉన్నారు.

# చౌటుప్పల్ మోటార్స్ ప్రారంభం

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందు చౌటుప్పల్ మోటార్స్ కార్ వాషింగ్ సెంటర్ ను నేలపట్ల గ్రామానికి చెందిన మేడి నరేష్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాచౌటుప్పల్ మోటార్స్ యజమాని మేడి నరేష్ మాట్లాడుతూ చౌటుప్పల్ మోటార్స్‌లో కార్స్ సేల్స్ సర్వీస్ వాటర్ వాషింగ్ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, బాబా షరీఫ్ నాయకులు బత్తుల విప్లవ్ ,నేలపట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల నరసింహ, గుండు మల్లయ్య గంగాపురం నాగేష్ పాలమాకుల నర్సింగ్ కోరగోని నరసింహ కోడెమ్ రాములు తడక వెంకటేష్ పాలమాకుల యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాల్వాయి స్రవంతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన గురుజ బిక్షం గౌడ్ అంజమ్మ దంపతుల కుమారుని వివాహం ఆదివారం మండల కేంద్రంలో ఓ ఫంక్షనల్ హాల్‌లో జరుగగా బిఆర్ఎస్ రాష్ట నాయకురాలు పాల్వాయి స్రవంతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, ఎలగలగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, సోమగోని రమేష్, సురిగిలింగ స్వామి, ఐతగోని విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పై పోరాడే వ్యక్తి శ్రీపాదరావు

## - కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మిలియన్ మార్చ్

## యాదిలో కరపత్రం ఆవిష్కరణ





వలిగొండ, మేజర్‌న్యూస్ : సీమాంధ్ర దోపిడి పాలనపై తిరుగుబాటు జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమ చరిత్రలో పోలీసుల బూట్ల చప్పులతో తుపాకి తూటలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించి రాష్ట్రాన్ని సాధించిన మిలియన్ మార్చ్ 10న యాది.రోజును గుర్తు చేస్తూ టియు జెఎసి ఆధ్వర్యంలో. హైదరాబాదులో ఈనెల 10న ట్యాంక్బండ్ నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ ని జయప్రదం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ వలిగొండ మండల కమిటీ అధ్యక్షులు గాజుల యాదగిరి అధ్యక్షతన మండల కేంద్రంలో టియు జేఏసీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల టియు జెఎసి గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ జాయింట్ కార్యదర్శి మంటి రమేష్ మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ మండల ఉపాధ్యక్షులు మొగిలిపాక నరసింహ పాల్గొన్నారు.